## వివక్షకు వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ పోరాటం



బత్తలపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

**బత్తలపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

హిందూ సమాజానికి సవాళ్లుగా మారిన కుల వివక్ష, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతులకు వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ పోరాటం చేస్తోందని ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారకర్త కిషోర్కి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఆర్కే ఫంక్షన్ హాల్లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. తొలుత గురుపూజ, ఆయుధపూజ నిర్వహించారు. ఖి ఆనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సవాళ్లను అధిగమించే మార్గాన్ని ప్రతి స్వయం సేవకుడికీ నిర్దేశిస్తుందన్నారు. అందులో స్వబోధ, సామాజిక సామరస్యం, కుటుంబ ప్రబోదన్, నాగడెక్ శిష్టాచార్, పద్యావరణ్ ఈ ఐదు సంకల్పాల నిర్దేశంలో తదుపరి శతాబ్దిలోకి ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు. అందులో ఇది తొలి అడుగు అన్నారు. ఇది రాజకీయ పార్టీ కాదన్నారు. హిందువులను చైతన్యవంతులను చేయడమే లక్ష్యమన్నారు. అనంతరం బత్తలపల్లి పురవీధులలో ఆర్ఎస్ఎస్ దుస్తులు ధరించి ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్. జై భారత్మాతకు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎఫ్ ప్రచారకర్త కూరే నారాయణస్వామి, ఆర్ఎస్ఎస్ నాయకులు కొమ్మినేని వెంకటేష్, షరాజ్ యోగానంద ఆచాకీ సాకే గోపాల్, ఈడిగ కాళప్ప కొండా కాశప్ప, ఈశ్వరచంద్ర ప్రసాద్, శివప్రసాద్, రామాంజి పెద్దన్న, సతీష్, మంగళ రామాంజి, ఉష్ణోనప్ప, చెడిపోతుల నారాయణస్వామి. పోట్లమర్రి ఆదినారాయణ, అంజన్ గౌడు, శంకరయ్య. అయ్యప్ప, సంగాల సూరీ, నాగేంద్ర, డాక్టర్ కిషోర్, జగన్, సాదూల రమేష్, కమతం లక్ష్మీనారాయణ, సాకే కిరణ్, ముసలప్ప, మల్లిఖార్జున, నెట్టెం కృష్ణయ్య పాల్గొన్నారు.

## ప్రజుక్తి పెయింట్ కాంట్రాక్టర్లకు దసరా బహుమతులు



కాంట్రాక్టర్లకు బహుమతులు అందజేస్తున్న వైసిపి ప్రముఖులు

**గోరంట్ల, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

దసరా పండుగను పురస్కరించుకొని తమ వ్యాపారాల్లో మంచి ఫలితాలు సాధించిన కాంట్రాక్టర్లను గుర్తించి వారికి విలువైన బహుమతులు అందజేసి ప్రోత్సహించింది గోరంట్ల పట్టణంలోని ప్రజుక్తి పెయింట్స్ యాజమాన్యం. పట్టణంలోని ప్రజిక్తి పెయింట్స్ ప్రొప్రైటర్ భానుప్రకాష్ తన దుకాణం ద్వారా అత్యధిక బిజినెస్ చేసి ఉత్తమ బిజినెస్ మ్యాన్గా నిలిచిన పలువురికి గురువారం విలువైన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని కలర్ పెయింట్స్ వ్యాపారులతో పాటు వైసిపి మండల అధ్యక్షులు వెంకటేష్, మండల వైసిపి సీనియర్ నాయకులు రాణాప్రతాప్సింగ్, వైసిపి బిసి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు, జర్నలిస్టులకు నూతన వస్త్రాలు పంపిణీ



నూతన వస్త్రాలు అందజేస్తున్న స్టేట్ డైరెక్టర్

**గోరంట్ల, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

రాజకీయాలు అంటే సమాజ సేవలో ఒక భాగమని అందులో నేను ఒక భాగస్వామినని నిరూపించుకుంటున్నాడు గోరంట్ల పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత, సమాజ సేవకుడు, గోల్డ్ షాప్ యజమాని నిమ్మల శ్రీధర్. దసరా పండుగను పురస్కరించుకుని తాను చేస్తున్న సమాజ సేవలో భాగంగా పట్టణంలోని పోలీసులకు మరియు గోరంట్ల జర్నలిస్టులకు నిమ్మల శ్రీధర్ నూతన వస్త్రాలతో పాటు స్వీట్ బాక్స్లను అందజేసి వారికి దసరా శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని నిత్యశ్రీ జ్యువెలరీ షాప్ వద్ద హస్తకళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, పులేరు నరేష్, ఉత్తమరెడ్డి, నాగేనాయక్, సింగిల్ విండో అధ్యక్షులు రవిమోహన్, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్కుమార్ తదితరుల చేతుల మీదుగా మండల జర్నలిస్టులకు దసరా కానుకలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, నరేష్, బిజెపి లక్ష్మినారాయణ, జనసేన సంతోష్కుమార్ తదితరులు మాట్లాడుతూ ఒకవైపు వ్యాపార రంగంలోనూ మరోవైపు రాజకీయంగానూ ఎదుగుతూ తన సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి వినియోగించడం, అభిమానంగా కానుకలు ఇవ్వడం అభినందనీయమని నిమ్మల శ్రీధర్ను ముఖ్యఅతిథులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిరిధర్గౌడ్, అజంతుల్లా, ఉమర్ఖాన్, నబీరసూల్, జయరాం, పసుపులేటి శ్రీనివాసులు, కురుబ మల్లికార్జున, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీనివాసులు, మహేంద్ర, సుబహాన్, మరెడ్డిపల్లి నరసింహులు, మామిడికాయల హరి, డీలర్ మల్లేష్, రమేష్, కలీం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో రైతులకు, మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం



జీఎస్టీ తగ్గింపు పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**తాడిమర్రి అక్టోబర్ 3 (ప్రభాతవార్త)**

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పరికరాలపై జీఎస్టీని తగ్గించి రైతులకు అండగా నిలిచిందని తాసిల్దార్ భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో వెంకట రంగారావు, ఏవో శేఖర్ నాయక్, ఏ పీ ఓ అనిల్ కుమార్ రెడ్డి, ఏపీఎంఐపీ శివ శంకర్ రెడ్డి తదితరులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో వివిధ శాఖల అధికారులు మరియు రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తగ్గించిన జీఎస్టీ పై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గతంలోట్రాక్టర్లుపై 12 జీఎస్టీ ఉండేదని ప్రస్తుతం5 , తగ్గించడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనాలు చేకూరే విధంగా అనేక వస్తువులపై జీఎస్టీ ని తగ్గించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు మరియుపెద్ద ఎత్తున రైతుల పాల్గొన్నారు.

## ప్రజల నుండి అభినందనలు వెల్లువ



ఆంజనేయస్వామి భజన బృందం దృశ్యం

**సోమందేపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త**

దేవి నవరాత్రుల సందర్భంగా వివిధ దేవాలయాలలో 11రోజులు అభయాంజనేయ స్వామి భజన బృందం కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు దిగ్విజయంగా జరిగాయి, మండల కేంద్రంలో.. దేవాలయాల కమిటీ గ్రామ ప్రజలు భజన బృందం అదేవిధంగా పాత్రికేయులు. ఈ మహత్కారంలో పాలుపంచుకుని ఆ మహాదేవతలఖి వద్దా ఒక్కొక్క రోజు ఒక్కొక్క మహా అమ్మవారి దేవాలయాల వద్ద భజనలు చేసి అమ్మవార్ల కృపకు పాత్రులు అయినందుకు వారందరికీ ప్రజలు భక్తాదులు ధన్యవాదాలు. తెలియజేశారు ఇదేవిధంగా ప్రతి సంవత్సరము ఆ దేవదేవతలకు నవరాత్రులు భజన సంకీర్తనలు జరగాలని మనసారా కోరుకుంటూ సకల జనులకు దేవతల కరుణాకటాక్షాలు ఉండాలని.. మనసారా కోరుకొన్నారు.

## రొద్దం పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ



గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడుతున్న ఈఓఆర్డి గోవిందప్ప.

**రొద్దం. అక్టోబర్ 3 ప్రభాతవార్త.**

మండల కేంద్రమైన రొద్దం పంచాయతీ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు తెదేపా నాయకులు గ్రామ ప్రజలు ఉపాధి కూలీలు ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరం ప్రణాళికలు సిద్ధం చేయడానికి గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రణాళిక ప్రక్రియలో భాగంగా నీటి సంరక్షణ పనులు చెక్ డాం పూడికతీత కాలువలు పూడికతీత మొక్కలు పెంపకం చెరువులో పూడికతీత పునరుద్ధరణ పనులు హార్టికల్చర్ మొక్కలు పెంపకం జాబ్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడు 100 రోజుల పని పూర్తి చేసుకునే విధంగా గ్రామ సభలో చర్చించడం జరిగింది సుమారు రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో ప్రణాళిక తయారు చేయనున్నట్లు అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీవో సూర్యనారాయణ ఈ ఓ ఆర్ డి గోవిందప్ప టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు ఫీల్డ్ అసిస్టెంట్ జి నరసింహమూర్తి తెదేపా నాయకులు చిన్నప్పయ్య చంద్రమౌళి రొద్దం నరసింహులు రామకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జాతిపిత జయంతి సందర్భంగా నివాళులర్పించిన తెదేపా నాయకులు

**రొద్దం. అక్టోబర్ 3 ప్రభాతవార్త.**

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సింగల్ విండో కార్యాలయంలో తెదేపా నాయకుల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వేచ్ఛ అనేది మన కోసమే కాదు ఇతరులకు సమానంగా ఉండాలని చాటి చెప్పిన నాయకుడు మహాత్మా గాంధీ స్వాతంత్రం రావడానికి అహింసా మార్గంలో వెళ్లి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచారని అంతటి గొప్ప మహోన్నత వ్యక్తి జయంతి వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కన్వీనర్ నరహరి సింగల్ విండో ప్రెసిడెంట్లు వీరాంజనేయులు రామచంద్ర శ్రీనాథ్ చౌదరి ఈసీ హరీష్ పవన్ కుమార్ తిరుపాల్ నాయుడు వి చంద్రశేఖర్ అశ్వర్థ నారాయణ సిద్దన్న ఉమాశంకర్ రుద్ర ప్రసాద్ ఎన్ రామకృష్ణ రమేష్ మంజు ప్రభాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బంగారు కృష్ణమూర్తిని సన్మానించిన బోయ లక్ష్మినారాయణ



స్టేట్ డైరెక్టర్ను సన్మానిస్తున్న బిజెపి నేత

**గోరంట్ల, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

రాష్ట్ర ఏపి అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్ బంగారు కృష్ణమూర్తిని బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ సన్మానించారు. కూటమి ప్రభుత్వంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపి అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్గా ఎంపికైన కదిరి బంగారు కృష్ణమూర్తిని ఆయన నివాసంలో శాలువా, పూలమాలలతో గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీర్ మేదర్ శ్రీనివాసులు, బజంత్రీ శంకర, కాచర్ల హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన బిజెపి నేతలు

**గోరంట్ల, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

బిజెపి నాయకుడు వెంకటాచలం మాతృమూర్తి వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గోరంట్ల మండల బిజెపి నాయకులు కదిరిలోని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి భజంత్రీ శంకర, జిల్లా యువమోర్చా కార్యదర్శి కాచర్ల హరీష్, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

## దుర్గమ్మ విగ్రహం నిమ్మజ్జనం

**బత్తలపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ధర్మవరం రోడ్డుకు ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహంను శుక్రవారం సాయంత్రం నిమ్మజ్జనం చేశారు. ఫ్రెండ్స్ లెవన్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం గత పదకొండు రోజులుగా వివిధ రూపాల్లో అలంకరణ పొంది భక్తులచే పూజలు అందుకుంది. అనంతరం భారీ వాహనంపై ఊరేగింపుగా ప్రదాన రహదారుల వెంబడి తీసుకువచ్చారు. కేరళ సంగీత వాయిద్యాలతో పాటు డప్పుల మోత, ఉరుముల శబ్దాలు, బాణసంచా మిరమిట్లు మధ్య దుర్గామాత దేదీప్యమానంగా వెలుగొందింది. రహదారుల కిరువైపుల భక్తులు దుర్గామాతను దర్శించుకున్నారు. అనంతరం చిత్రావతి నదిలో నిమ్మజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులతో పాటు, పలువురు భక్తులు పాల్గొన్నారు. బత్తలపల్లి ఎఎస్ఐ సోమశేఖర్ మూర్తి తమ సిబ్బందితో బందోబస్తును పర్యవేక్షించారు.

## కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి



పోస్టర్ విడుదల చేసిన జేఏసీ ఉద్యోగులు

**కొత్తచెరువు అక్టోబర్ 2 ప్రభాతవార్త**

కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు దీర్ఘకాలికంగా ఉన్న పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం దశాబ్ద ఐక్యత భవిష్యత్ పోరాట సభ పోస్టర్ ను జేఏసీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు . అక్టోబర్ 12 న విజయవాడ సమగ్ర శిక్ష కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఫెడరేషన్ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే దశాబ్ద ఐక్యత భవిష్యత్తు పోరాట సభ ను విజయవంతం చేయాలని జేఏసీ కోరారు. గత 20సంవత్సరాల నుండి జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం నందు ఇలా 18విభాగాల ఉద్యోగులు, టీచింగ్ మరియు వివీవి టీచింగ్ సిబ్బంది అలాగే జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం నందు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మెసెంజర్లు, సైట్ ఇంజినీర్స్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నారు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రధాన డిమాండ్స్ ని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వి. ఓబిరెడ్డి, జేఏసీ నాయకులు వరప్రసాద్ , భాస్కర్ , ఓబులేసు, ముకుంద రెడ్డి, శ్రీలత, రామమోహన్ రెడ్డి, హేమాలత, భాస్కర్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలలో బుక్కపట్నం జట్టు విజయం



బుక్కపట్నం జట్టుకు బహుమతిని ప్రధానం చేస్తున్న సామకోటి బ్రదర్

**బుక్కపట్నం, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని జడ్పీహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాల నందు సామకోటి బ్రదర్స్ సౌజన్యంతో నిర్వహించిన కబడ్డీ పోటీలలో బుక్కపట్నం జట్టు విజయం సాధించింది. ఫైనల్ పోటీలలో బుక్కపట్నం జట్టు , కుంటిమద్ది జట్లు పాల్గొనగా దసరా పండుగ సందర్భంగా ఫైనల్ నిర్వహించారు. రసవత్తరంగా సాగిన ఈ పోటీలలో చివరకు ఉక్కు పట్టణం జట్టు విజయం సాధించింది. దీంతో విజయం సాధించిన ఒక పట్నం జట్టుకు టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, తెలుగు యువత నాయకుడు సామకోటి ఈశ్వరయ్యల చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, విద్యార్థులకు చదువులతో పాటు ఆటలు ఎంతో అవసరమని, ఆటల వల్ల శారీరకృధత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతాయన్నారు. యువత చెడు అలవాట్లను దూరం పెట్టి ఆటలపై దృష్టి కేంద్రీకరించి తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం గెలుపొందిన బుక్కపట్నం జట్టు క్రీడాకారులు కప్పుతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తగ్గుపర్తి గ్రామ పంచాయతీలో గ్రామ సభ

**బెలుగుప్ప, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

తగ్గుపర్తి గ్రామ పంచాయతీలో సర్పంచ్ డబ్బర మౌనిక అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ అభివృద్ధి పనులు, జరగబోయే పనులుపైన, జిపిడిపి, ఉపాధి హామీ పథకం 2026-27కీ సంబందించిన ప్లాన్ తదితర విషయాలుపైన గ్రామ ప్రజలతో చర్చించి, ఆమోదించడమైనది. ఈ సమావేశంకు హాజరైన మండలం అభివృద్ధి అధికారి జిపిడిపి, ఎటి, పంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు డబ్బర వెంకట్ నాయుడు, సీనియర్ నాయకులు రాధా కృష్ణ, జయరాం గారు, డబ్బర వెంకటేష్, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి దేవికి అఖండ పూజలు ముగిసిన నవరాత్రులు



పూజల్లో ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య, మండల అధ్యక్షులు సిసి హరిదాస్

**సోమందేపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త,**

తోగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవం అయిన చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారి కి అఖండ పూజలు జరిగాయి, మండలకేంద్రం లోని పాత ఊరిలో వెలసిన శ్రీ చౌడేశ్వరి మాతా కు గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి, నవరాత్రులను పురస్కరించుకుని ఆలయ ధర్మకర్త, మాజీ సర్పంచ్ డీసీ ఈశ్వరయ్య ప్రతిరోజూ అమ్మవారిని ఓ అలంకరణ చేయించారు, దసరా పండుగను పురస్కరించుకొని శ్రీ చౌడేశ్వరి మాతా కు విశేష పూజలు చేయించారు, 11 రోజులు అమ్మవారికి పూజలు చేయించిన వారికి, భక్తులకు, ప్రజలకు డీసీ ఈశ్వరయ్య దంపతులు ధన్యవాదాలు తెలిపారు, తొగట వీర క్షత్రియ సంఘం మండల అధ్యక్షులు సిసి హరిదాస్ కుటుంబ సభ్యులు పూజల్లో పాల్గొని తమ మొక్కలను తీర్చుకున్నారు గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు, జ్యోతి కమిటీ సభ్యులతో కలిసి అమ్మవారికి పూజలు చేయించిన, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా భక్తాదులు వందలాదిమంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : ఎంపిడిఓ కేశవరెడ్డి

**గుడిబండ అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మడకశిర పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణంలో నేడు శనివారం జరిగే ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ కేశవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తోందని ఈ కార్యక్రమానికి మండలంలోని ఆటో డ్రైవర్ సేవలో పథకానికి ఎంపికైన 41 మంది లబ్ధిదారులు మడకశిర పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణంలో నిర్వహించే ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపీడీవో కేశవరెడ్డి తెలిపారు. నేడు ఉదయం 9:30 గంటలకు నియోజకవర్గ కేంద్రంలోని జూనియర్ కళాశాలలో జరిగే ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమానికి ఎంఎల్ఏ ఎంఎస్ రాజు ముఖ్య అతిథిగా హాజరవుతారని కావున మండలంలోని ఎంపికైన 41 మంది ఆటో డ్రైవర్లు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనాలని తెలిపారు. అలాగే మండలంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ 64వ సర్వసభ్య సమావేశం నిర్వహణ



పాస్టర్లకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 03 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 64 వ సర్వసభ్య సమావేశముశుక్రవారము యేసు కృపా మందిరం, రాచానాపల్లి లో అధ్యక్షులు పాస్టర్. రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. దైవ సేవకులు పాటలుపాడిదేవునినామాన్ని ఘనపరిచారు. పాస్టర్. రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆరాధన జరిగించారు. ముఖ్య ప్రసంగీకులు: బిషప్. డాక్టర్ ఎం. ఫ్రాన్సిస్ జాక్సన్, సీనియర్ పాస్టర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కే ఎంపీసీమోంట్జాయన్పెంతుకోస్తుల చర్చ్, కర్ణాటక ఆషేరు ఆశీర్వదింపబడినవాడు, అభిషేకించబడినవాడు, ప్రేమతో తన సహోదరులతో కలిసి ఉన్నాడు. ప్రస్తుత కాలంలో ప్రతి దైవజనుడు ఆషేరు వలె ఆశీర్వదింపబడిన వాడును, అభిషేకించబడినవాడు, ప్రేమతో తన సహోదరులతో కలిసిఉండాలనికృపపరిశుద్ధాత్మదేవుడు ద్వారాపొందుకోవాలని బోధించారు. యేసు కృపా మందిరం సంఘ కాపరి పాస్టర్ నవీన్, ప్రసంగమునుతెలుగులోనికి అనువాదము చేసిరి. అధ్యక్షులుగా పాస్టర్. రెడ్డి వారి నెహెమ్యానాగరాజు, వైస్, ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు , సెక్రటరీ పాస్టర్. జి ఆర్ఆనంద్ , జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే , ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. జహంగీర్ జాషువా, పాస్టర్. విజయ్ సింహ, పాస్టర్. చార్లెస్ నాయక్, పాస్టర్. లాబాను సుధాకర్ పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షులు: రెవ. బందెల రాజు ఏ వో బైబిల్ మిషన్, గౌరవ అతిథి: పాస్టర్ ఆనంద్ రాజు ప్రాజెక్టు క్రైస్ట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీస్, కర్ణాటకశుభాకాంక్షలు తెలియజేశారు. గౌరవ సలహాదారులు పాస్టర్ శాంసన్ నాయక్, పాస్టర్గిద్యోను ,పాస్టర్ చల్లాకిషోర్, చౌదరి ,రెవ. జీవప్రకాష్ ,శుభాకాంక్షలుతెలియజేశారు. ప్రార్థన కోఆర్డినేటర్ పాస్టర్, శాంతవర్ధన్, పాల్గొన్నారు. దైవజనులందరూ దేశము కొరకు రాష్ట్రంకొరకుప్రత్యేకంగా అనారోగ్యముతోహస్పిటల్లోచికిత్సపొందుతున్న వారి కొరకు వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కుప్రార్థించారు. వైద్యసహాయము నిమిత్తము పాస్టర్ ఆనంద్ కళ్యాణదుర్గం రూ. 10,000, పాస్టర్ జాన్సన్ గుమ్మకట్ట రూ. 15,000, చర్చి నిర్మాణముకొరకుపాస్టర్, శాంసన్, నాయక్, కి రూ. 26,000జయరాజునాయక్, వరలికళ్యాణదుర్గంరూ. 15,000/ అందజేశారు. అసోసియేషన్ విచ్చేసిన అతిధులను మూమెంటో, శాలువాతో సత్కరించారు. పాస్టర్. గిద్యోను, ప్రార్థన, .రెవ. జీవ ప్రకాష్ ఆశీర్వాద ప్రార్థనతో కార్యక్రమము ముగించారు.

## వీరభద్ర స్వామికి 10వ రోజు పూజలు



**అగళి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

దసరా శరణ్ణవరాత్రి వేడుకల్లో భాగంగా 9 రోజులు పూర్తి అయినా కూడా ప్రతి యేటా దసరా నవరాత్రి ఉత్సవాలు పూర్తి అయిన అనంతరం దశమిరోజు కూడా పూజలు కొనసాగుతాయి. వీరభద్ర స్వామిని, లక్ష్మి రంగనాథస్వామిని వివిధ రకాల పూలతో, ఆభరణాలతో అలంకరించి పూజలు నిర్వహిస్తారు. వీరభద్ర స్వామి అగ్నిగుండ మహోత్సవం శనివారం ఘనంగా జరుగుతుంది. ఆదివారం రోజు వీరభద్ర స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఈ రెండు కార్యక్రమాలకు ఆంధ్రప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరు అవుతారు. ప్రతియేటా దసర అనంతరం కూడా వీరభద్ర స్వామికి పూజలు జరగడం ఆనవాయితీ.

## ఘనంగా మహాలక్ష్మి దసర పూజలు

**అగళి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



శరణ్ణవరాత్రి ఉత్సవ వేడుకలో భాగంగా రత్నగిరి కొల్హాపురి మహాలక్ష్మి, అగళి మారెమ్మ దేవతలను రంగురంగు పూలతో విద్యుత్ దీపాలతో రోజుకో రూపంలో అలంకరించి పూజలు నిర్వహించారు. మరీ ముఖ్యంగా శుక్రవారం రోజు మహాలక్ష్మికి, మ ఆరెమ్మకు చాలా ఇష్టమైన రోజు, ఆ రోజు దేవతలకు ముఖ్యంగా మహిళలు హారతులను ప్రత్యేకంగా తయారు చేసి దేవాలయాల చుట్టూ తిప్పుతారు. ఆ హారతులను గన్నేరు పూలతో, వేపాకులతో బియ్యం, బియ్యపు పిండితో హారతులను తయారు చేసి దేవాలయం చుట్టూ తిప్పుతారు. శుక్రవారం రోజు దేవతల పూజల్లో పాల్గొంటనే అన్ని శుభాలే కలుగుతాయని భక్తుల విశ్వాసం. మహా మంగళహారతి అనంతరం కార్యక్రమాన్ని ముగించారు.

## ఆర్డీటి ఎఫ్సిఆర్ఎ రెన్యూవల్ చేయాలని మోకాళ్లపై నిరసన




మోకాళ్లపై కూర్చోని నిరసిన వ్యక్తం చేస్తున్న ఆర్టిఐ సభ్యులు

**బత్తలపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

ఆర్టిటికి ఎఫ్ సిఆర్ఎను రెన్యూవల్ చేయాలని కోరుతూ సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక సంస్థ ఆధ్వర్యంలోమోకాళ్లపై కూర్చోని నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ వద్ద శుక్రవారం వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక సంస్థ మండల వైస్ ప్రెసిడెంట్ మాతంగి కాటమయ్య మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎనలేనటువంటి సేవలు అందిస్తున్న ఆర్డీటి సంస్థకు ఎఫ్సిఆర్ఎను వెంటనే రెన్యూవల్ చేయాలన్నారు. నిరుపేద బడుగు బలహీన పేద ప్రజలకు, విద్యార్థినీ విద్యార్థులకు విద్యా, వైద్య, మహిళా అభివృద్ధి. మానసిక వికలాంగుల అభివృద్ధి కొరకు ఆర్జీటి సంస్థ అనేక కార్యక్రమాల ద్వారా వారిని ముందుకు నడిపిస్తోందన్నారు. ఇలాంటి ఆర్డీటి సంస్థకు నిధులు కొరత ఏర్పడడం చాలా బాధకరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వర్గాలకు చెందిన పేద ప్రజలు వారికంటూ ఒక గౌరవం, విలువ వచ్చాయన్నారు. అందుకు కారణం ఆర్టీటి సంస్థ అన్నారు. అలాంటి అర్థిటి సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఎఫెసిఆర్ఎ రెన్యూవల్ విషయంలో చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక సంస్థ సభ్యులు. శంకర్, లక్ష్మీనారాయణ, బత్తలపల్లి మండల యూత్ హేమంత్, పవన్, కళ్యాణ్, గిరీష్కుమార్, అజయ్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టును ప్రాణాపాయం నుండి కాపాడిన ఎమ్మెల్యే సురేంద్రబాబుకు జర్నలిస్టుల కృతజ్ఞతలు



ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న జర్నలిస్టులు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 3 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన ఇషాక్ అనే ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టును ప్రాణాపాయం నుండి కాపాడేందుకు ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రత్యక్షంగా పరామర్శించడంతోపాటు చికిత్సకు అయ్యే ఖర్చులన్నీ తానే భరిస్తానని మెరుగైన చికిత్సలు అందజేయాలని ఆర్థిక సహాయం అందిండం ద్వారా జర్నలిస్టు ఇషాక్ కోల్పోవడంతో శుక్రవారం స్థానిక ప్రజా వేదికలో ఎమ్మెల్యే సురేంద్రబాబును కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ హై బిపి తో తీవ్ర అనారోగ్యానికి గురై ప్రాణాపాయ స్థితిలో అనంతపురం ప్రైవేట్ ఆస్పత్రిలో అడ్మిట్ అయినా ఇషాక్ ను ఎమ్మెల్యే సకాలంలో స్పందించి ఆర్థిక భరోసా ఇచ్చి సహాయం చేసినందువల్లే నేడు ప్రాణాపాయం నుండి బయటపడగలిగారని అన్నారు. ఒక జర్నలిస్టు పట్ల బాధ్యతగా ఎమ్మెల్యే సురేంద్రబాబు తోడ్పాటు అందించి ఆదుకోవడం హర్షనీయమని మంచి ఎమ్మెల్యే కళ్యాణదుర్గంలో ఉండడం తమ అదృష్టమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబులు పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఎంపీపీపై అవిశ్వాసం పెట్టాలని ఆర్‌డిఓకు వినతి పత్రం



అవిశ్వాస తీర్మాణంకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బెలుగుప్ప, అక్టోబర్ 3 ప్రభాతవార్త

ఎంపీపీ పెద్దన్నపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఎనిమిది మంది వైసీపీ ఎంపీటీసీలు కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత్ బాబుకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఎంపీటీసీలు మాట్లాడుతూ.. ఎంపీపీ పెద్దన్న మండల అభివృద్ధికి మాతో సహకరించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాడని, ఎంపీటీసీ సభ్యులకు కనీస మర్యాద ఇవ్వకుండా తక్కువ చేసి చూడడం, మండల పనుల విషయంలో కనీసం ఎంపీటీసీ సభ్యులకు తెలుపుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నాడని, ఇలా అనేక కారణాలతో మెజార్టీ సభ్యులైన మేము ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1991లోని 245 సెక్షన్ 1 మేరకు ఎంపీపీ పెద్దన్న పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని నిర్ణయించుకున్నాము, కావున ఎంపీపీ పెద్దన్నపై అవిశ్వాసం తీర్మానం చేపట్టాలని మెజార్టీ సభ్యులు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో జిల్లా అధికారి ప్రతినిధి వీరన్న, మండల కన్వీనర్ మచ్చన్న నాయకులు శ్రీనివాసులు, శివలింగప్ప, త్రిలోక్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరెడ్డి, గోవింద్ రెడ్డి, రమేష్ మోహన్, ఎంపీటీసీలు వరలక్ష్మి, ప్రభావతమ్మ, రేఖమ్మ, నాగరత్నమ్మ, అంజనమ్మ, సురేష్ ప్రసాద్ వీర బొమ్మన్నలు ఉన్నారు.

## ఎర్రగుడి గ్రామంలో గ్రామ సభ




రీ సర్వేపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, అక్టోబర్ 3 ప్రభాతవార్త

బెలుగుప్ప మండలం ఎర్రగుడి గ్రామములో రీ సర్వేలో భాగంగా 3వ విడతలో బెలుగుప్ప మండలంలో ఎర్రగుడి గ్రామం ఎంపిక చేయడమైనది. సదరు ఎంపిక మేరకు, ఉన్నత అధికారుల సూచనల మేరకు ఎర్రగుడి గ్రామము లో శుక్రవారం గ్రామ సభ ఏర్పాటు చేశారు. సదరు గ్రామ సభలో రైతులకు రీ సర్వే యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. గ్రామములో ర్యాలీ కూడా నిర్వహించి, గ్రామములో రైతులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. సదరు గ్రామ సభలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేర్లు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో రైతులకు, మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం



జీఎస్టీ తగ్గింపు పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

తాడిమర్రి అక్టోబర్ 3 (ప్రభాతవార్త)

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పరికరాలపై జీఎస్టీని తగ్గించి రైతులకు అండగా నిలిచిందని తాసిల్దార్ భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో వెంకట రంగారావు, ఏవో శేఖర్ నాయక్, ఏ పి ఓ అనిల్ కుమార్ రెడ్డి, ఏపీఎంఐపీ శివ శంకర్ రెడ్డి తదితరులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో వివిధ శాఖల అధికారులు మరియు రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తగ్గించిన జీఎస్టీ పై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గతంలోట్రాక్టర్లపై 12 జీఎస్టీ ఉండేదని ప్రస్తుతం5 , తగ్గించడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనాలు చేకూరే విధంగా అనేక వస్తువులపై జీఎస్టీ ని తగ్గించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు మరియుపెద్ద ఎత్తున రైతుల పాల్గొన్నారు.

## నేడు వాహనమిత్ర ఆటో డ్రైవర్ల ర్యాలీ

గుత్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో శనివారం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వాహనమిత్ర పథకం అమలు చేస్తున్న నేపథ్యంలో భారీగా ఆటో డ్రైవర్లతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పార్టీ కన్వీనర్ ఎంకె చౌదరి తెలిపారు. ఇబ్బందులు ఎదుర్కొంటున్న డ్రైవర్లకు ఏడాదికి 15000 రూపాయలు చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు, ఈ ర్యాలీకి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, పార్టీ ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ హాజరవుతారని తెలిపారు. లబ్ధి పొందే ప్రతి ఆటో డ్రైవర్ ఈ ర్యాలీకి హాజరు కావాలని, ఈ కార్యక్రమాన్ని ఎన్డీఏ కూటమి నాయకులు జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల సమావేశం వాయిదా

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము)అక్టోబరు 3 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లాలో అక్టోబరు 4న జరగాల్సిన రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సిఎస్) జిల్లా శాఖ కమిటీ సభ్యుల ఎన్నికల సమావేశం వాయిదా పడింది. అనివార్య కారణాల వల్ల ఈ సమావేశం వాయిదా వేయబడిందని జిల్లా కోఆపరేటివ్ అధికారి ఆర్. కృష్ణ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కాలవకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

- దుర్గం ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటాను
- ఘనంగా కాలవ జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకలు లో పాల్గొన్న టిడిపి నాయకులు

గుమ్మఘట్ట అక్టోబర్ 03 ప్రభాతవార్త

ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు రాయదుర్గం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగించారు నియోజకవర్గం లోని కాలవ శ్రీనివాసులు పుట్టినరోజు జరుపుకుంటున్న దుర్గం ప్రజలకు ఇది ఒక వరం లాంటిదని పెద్ద ఎత్తున పాల్గొని టిడిపి శ్రేణులు అభిమానులు కార్యకర్తలు నాయకులు కూటమి నాయకులు అందరూ కలిసి కాలవ శ్రీనివాసులు ను పార్టీ కార్యాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కాలవ జన్మదిన సందర్భంగా పట్టణంలోని ఆశ్రమాలలో ఆసుపత్రిలో తదితర వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు పట్టణ ప్రజలు తో పాటు ఐదు మండలాల మండల కన్వీనర్లు క్లస్టర్ ఇంచార్జ్లు సర్పంచులు ఎంపిటిసి లు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు కాలవను కలిసి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నిండు నూరేళ్ళు రాజకీయ రంగం లో ఎదిగి దుర్గం ప్రజలకు ఎల్లప్పుడు తోడుగా నిలవాలని చల్లగా దేవుడు కాపాడాలని శుభాకాంక్షలు తెలిపారు శుభాకాంక్షలు తెలియజేసిన కాలవ హృదయులకు అభిమానులు కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కోరారు ఈ కార్యక్రమంలో రాయదుర్గం టిడిపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు, రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి, వైస్ చైర్మన్ మిద్దింటి ధాన వేంద్ర, వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి కిష్టప్ప,పొరాళ్ళ పురుషోత్తం, గాజుల వెంకటేష్,కడ్డిపుడి మహబూబ్ బాషా,ఇనాయత్,ఐదు మండలాల కన్వీనర్లు రాయదుర్గం కన్వీనర్ హనుమంతప్ప,గుమ్మఘట్ట కన్వీనర్ గిరి మల్లప్ప, హిరేహాల్ మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి కనేకల్ కన్వీనర్ లాలెప్ప,బొమ్మనహాళ్ కన్వీనర్ బలరాం రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ గుమ్మఘట్ట క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న,కనేకల్ క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాయదుర్గం క్లస్టర్ ఇంచార్జ్ సిద్దప్ప, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణ కెపి దొడ్డి నాగరాజు ఉస్మాన్,కదరంపల్లి సోమశేఖర్ సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు అభిమానులు కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు




మహిళలకు చీరల పంపిణీ చేస్తున్న మాకాశి, తెదేపా నాయకులు

డి.హిరెహాళ్ అక్టోబరు 3 ప్రభాతవార్త

ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు జన్మదిన వేడుకలను తెదేపా నాయకులు, తెదేపా మాజీ మండల కన్వీనర్ మాకాశి వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. గురువారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో స్థానిక కూటమి నాయకులతో కలిసి దసరా శుభాకాంక్షలు తో పాటు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ నేపథంలో మాకాశి కుటుంబ సభ్యులు, తెదేపా నాయకులు, కూటమి నాయకులు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు సందర్భంగా గ్రామంలోని 41 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. తెదేపా శ్రేణులు, ఎమ్మెల్యే అభిమానుల మధ్య జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బోయ నాగయ్య, మాకాశి సిద్దప్ప, మాకాశి బసవరాజు, మాకాసి మల్లయ్య, వద్దే మారెన్న, సిద్దాపురం రాజా, శంకరప్ప, గోవిందు, కురవ కొమారప్ప, ఖాసింపీరా, భాస్కర్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

## సంతేకొండాపురంలో గ్రామసభ



సమావేశంలో ప్రసంగిస్తున్న డి.ఎల్.డి.ఓ నాగేశ్వరరావు

బ్రహ్మ సముద్రం అక్టోబర్ 3 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండల పరిధి లోని సంతే కొండాపురం గ్రామపంచాయతీ యందు సర్పంచ్ మల్లెల వనిత ఆధ్వర్యంలో గ్రామసభ జరపడం జరిగినది ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ నాగేశ్వరరావు గ్రామస్తుల నుద్దేశించి ప్రసంగిస్తూ గ్రామసభ యొక్క ముఖ్య ఉద్దేశం పనులకు గుర్తింపు మరియు ప్రాధాన్యత క్రమం వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించడం మరియు సభలో గ్రామాలలో మంచినీటి సమస్య ఆరోగ్య సమస్య ఉపాధి హామీ పథకం పనుల పురోగతి గురించి విఫలము చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి రంగనాయకులు పంచాయతీ కార్యదర్శి అనిత సింగిల్ విండో ప్రెసెంట్ ఓబులేసు సచివాలయ ఉద్యోగులు ప్రియాంక శ్రీదేవి హనుమంతు ఆరోగ్య సిబ్బంది సల్మా మల్లేశ్వరి ఉద్యోగుల వార్డు సభ్యులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## బైర సముద్రంలో రీ సర్వే పై గ్రామ సభ



సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్

బ్రహ్మ సముద్రం అక్టోబర్ 3 ప్రభాతవార్త

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని బైర సమ్మద్ర గ్రామము నందు తహసీల్దార్ సుమతి ఆధ్వర్యంలో రీ సర్వే పై రైతులకు అవగాహన కార్య క్రమం నిర్వహించ డం జరిగింది. ఈ సందర్భంగా రైతుల నుద్దేశించి తహసీల్దార్ సుమతి ప్రసంగిస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే గ్రామము నందు నిర్వహించుతున్నామని రైతులు మీయొక్క భూములను దగ్గరుండి అధికారులకు సహకరించి మీభూములను సర్వే చేయించుకొని హద్దులు చేయించుకొని రాళ్ళు పట్టించుకోవాలని అనవసరంగా తగవులు పెట్టుకొని వచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ సుమతి.రి సర్వే డి టి.కుళ్ళాయప్ప ఆర్ ఐ నాగిరెడ్డి.వి ఆర్ ఓ నాగరాజు.పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్. తెలుగు దేశం నాయకులు. లింగన్న. లక్ష్మన్న, వెంకటేశులు మరియు సర్వే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఘనంగా దసరా వేడుకలు





అమ్మవారిని, సాయిబాబా పల్లకిని ఊరేగిస్తున్న దృశ్యం

గుత్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాలతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో పది రోజులపాటు ప్రత్యేక అలంకరణలతో అమ్మవారు, సాయినాథుడు భక్తులకు దర్శనమిచ్చారు. కాగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ప్రాచీన రేణుక ఎల్లమ్మదేవి ఉత్సవ విగ్రహాన్ని, కోట నుండి పేట వరకు ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. అంతకుమునుపు ఆలయం వద్ద మహిళలకు ప్రత్యేక ముగ్గుల పోటీలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీషిరిడిసాయినాథుని చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహానికి సాయి పల్లకి సేవ చేశారు. వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి వాహనంపై ఊరేగింపు నిర్వహించారు. తమిళనాడుకు చెందిన ప్రత్యేక వాయిద్య కళాకారుల బృందం చేసిన ప్రదర్శన ప్రజలను అలరించింది. ఉత్సవాల సందర్భంగా శమీవృక్షంను దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. కోట ప్రాంతంలో ఉన్న బెనకల బావిలో రేణుక ఎల్లమ్మతల్లికి తెప్పోత్సవం నిర్వహించారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఆయా ఆలయాల వద్ద భక్తి భావం సంతరించుకుంది. అనంతరం కేరింతల నడుమ వసంతోత్సవం నిర్వహించుకున్నారు.

## నల్ల బ్యాడ్జీలతో రైల్వే కార్మికుల నిరసన



రైల్వే కార్మికులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైన దృశ్యం

గుత్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

రైల్వే బోర్డు ఉత్తర్వులకు వ్యతిరేకంగా కార్మికులకు కారణం లేని వర్కింగ్ పద్ధతుల ద్వారా ఇబ్బందులకు గురిచేస్తున్నారని నిరసిస్తూ రైల్వే రన్నింగ్ స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యదర్శి శేఖర్‌బాబు మాట్లాడుతూ విధుల నిర్వహణ వేళలు, విధి విధానం లేని డ్యూటీ నియమ నిబంధనలు తదితర వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున కార్మికులు తమ నిరసన వ్యక్తం చేస్తూ విధులకు హాజరయ్యారు.

## ఘనంగా గాంధీజీ, శాస్త్రీజీ జయంతి వేడుకలు



గాంధీజీకి నివాళులర్పించిన దృశ్యం

గుత్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

పట్టణంలో భారత జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ దివంగత ప్రధానమంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, కోట విజయభాస్కర్‌చౌదరి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, బిజెపి నాయకులు, జనవిజ్ఞాన వేదిక, తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా వారికి నివాళులర్పించారు. అదేవిధంగా పెన్ననర్ల కార్యాలయంలో రామ్మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక సబ్ జైలు ప్రాంగణంలో సూపరింటెండెంట్ వద్దే మహేశ్వరుడు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించి ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పాటించారు.

## ఈనెల 12న విజయవాడలో జరిగే పోరాట సభను జయప్రదం చేయండి



పోస్టర్లను విడుదల చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్స్ ఉద్యోగులు.

కనగానపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయం నందు శుక్రవారం సమగ్ర శిక్షణ కింద పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఈనెల 12న విజయవాడలో జరిగే దశాబ్ద కాలం ఐక్యత పోరుబాట జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20సంవత్సరాల నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంతో కీలకమైన విద్యాశాఖ సమగ్రశిక్ష నందు ప్రతి మండల విద్యాశాఖ కార్యాలయంలో, ప్రతి ఉన్నత పాఠశాల నందు, భవిత కేంద్రాల నందు కేజీబీవీ పాఠశాల నందు అలాగే జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం నందు ఇలా 18 విభాగాల ఉద్యోగులు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది అలాగే జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం నందు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మెసెంజర్లు, సైట్ ఇంజినీర్స్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నామని ఇప్పటికైనా మా యొక్క ప్రధాన సమస్యలను, డిమాండ్స్ ని ప్రభుత్వం పరిస్కారానికి కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా జేఏసీ ప్రధానకార్యదర్శి హెచ్.రామన్న,జేఏసీ నాయకులు బంగి.నారాయణస్వామి , వల్లూరి.జగదీశ్వరయ్య, వరలక్ష్మి, సుకన్య, శ్రీదేవి ఉమాదేవి,మాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వాహనమిత్రకు ఎంపికయిన లబ్ధిదారులు ప్రజావేదిక వద్ద హాజరు కండి

కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు.

బ్రహ్మ సముద్రం అక్టోబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వాహన మిత్ర పథకం శనివారం ముఖ్యమంత్రి గారిచేత ప్రారంభించ నున్న సందర్భంగా బ్రాహ్మ సముద్రము మండల నందు వాహన మిత్ర పథకం నకు ఎంపికయిన లబ్ధిదారులు మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్య కర్తలు శనివారం కళ్యాణ దుర్గం శాసన సభ అధ్యక్షులు అమిలి నేని సురేంద్ర బాబు గారి ప్రజావేదిక వద్ద హాజరై కార్య క్రమం ను జయప్రదం చేయాలని మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు పత్రికా ముఖంగా తెలియజేశారు.

## కుటుంబ సమస్యలతో గొంతు కోసుకొని వ్యక్తి హల్ చల్..!

- చికిత్స పొందుతూ పరుగులు, పట్టుకొచ్చి చికిత్స చేయించిన పోలీసులు
- మెరుగైన చికిత్సకై వైద్యుల సూచనలతో జిల్లా కేంద్రానికి తరలింపు

ఉరవకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త



చికిత్స పొందుతూ పరుగులు తీసిన బోయ శేఖర్‌ను ఆసుపత్రికి తరలిస్తున్న పోలీసులు

కుటుంబ సమస్యలతో గొంతు కోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన బోయ శేఖర్ అనే వ్యక్తి గురువారం పట్టణంలో హల్ చల్ సృష్టించి పోలీసులను పరుగులు పెట్టించాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూనే తప్పించుకొని గొంతులోంచి ధారగా రక్తం కారుతుండగానే రోడ్లపైకి పరుగులు పెట్టగా పోలీసులు అతన్ని అతికష్టం మీద ఆసుపత్రికి పట్టుకొచ్చి వైద్యం చేయించారు. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...పట్టణంలోని హమాలీ కాలనీలో నివాసముండే బోయ శేఖర్ లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. అయితే గత కొంత కాలంగా కుటుంబ సమస్యలు అధికం కావడంతో బాధపడుతున్నట్లు సమాచారం. ఈక్రమంలో గురువారం దసరా పండుగరోజు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి పక్కన బూదగవి గ్రామ సమీపంలో కత్తితో గొంతు కోసుకొని పడివున్న అతన్ని స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు చికిత్సకై ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. ఆసుపత్రిలో సిబ్బంది అతనికి కట్టుకడుతుండగానే అందరినీ తప్పించుకొని బయట రోడ్డుపైకి పరుగులు పెట్టాడు. దీంతో సీఐ బి.మహానంది సిబ్బంది అతన్ని వెంబడించి చికిత్స చేయించుకోవాలని బ్రతిమలాడినా అతను వినకపోవడంతో అతికష్టం మీద పట్టుకొనివచ్చి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## ఉత్తమ సర్పంచ్‌కు సన్మానం



వ్యాసాపురం గ్రామ సర్పంచ్ కె.సీతారాములును సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త

ఉత్తమ సర్పంచ్‌గా ఆగస్టు 15న దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అతిథిగా హాజరైన మండల పరిధిలోని వ్యాసాపురం గ్రామ సర్పంచ్ కె.సీతారాములును ఎస్.కె రిక్రియేషన్ క్లబ్ పాలకవర్గం ఘనంగా సన్మానించింది. గాంధీ జయంతి సందర్భంగా గురువారం క్లబ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు ముత్తలూరు ఎర్రిస్వామినాయుడు, కార్యదర్శి చుక్కా రవీంద్రనాథ్ బృందం సర్పంచ్ కె.సీతారాములుకు శాలువాకప్పి పూలమాలతో సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సర్పంచ్ కె.సీతారాములు ఎస్.కె రిక్రియేషన్ క్లబ్ సభ్యులుగా కూడా ఉన్నారని ఆయన భవిష్యత్తులో మరెన్నో అవార్డు, సత్కారాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు శ్యామ్‌రావు, రాంబాబు, పాల్తూరు రమేష్, సీనియర్ సభ్యులు నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం అడిగితే... ఎస్సీ కేసు పెడతానని బెదిరింపులు

వజ్రకరూరు అక్టోబర్ 3 ప్రభాతవార్త



మల్లికార్జున రెడ్డి

సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామపంచాయతీకు వచ్చిన నిధులు వాటిని ఖర్చుపెట్టిన వివరాలు ను అడిగినందుకు ఎస్సీ కేసు పెడతానంటూ గ్రామ కార్యదర్శి బెదిరించినట్లు దరఖాస్తుదారుడు మల్లికార్జున రెడ్డి శుక్రవారం మీడియా ముందు వాపోయాడు. వజ్రకరూరు గ్రామపంచాయతీ కార్యాలయంకు 2021 నుండి 2025 జూన్ వరకు 15 ఫైనాన్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు పనులు చేపట్టిన ప్రదేశంలో వాటి చిరునామా పనులకు సంబంధించిన వివరాలను జిరాక్సు రూపంలో ఇస్తూ సంబంధించిన ఫోటోలు పరిశీలనకు అనుమతి ఇవ్వాలి అని. జూలై28న సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్నా డు. గడువు ముగిసిన సమాచారం ఇవ్వకపోవడంతో వజ్రకరూరు ఎంపిడివో కు సెప్టెంబర్ ఒకటవ తేదీన మొదట అప్పిలు చేశాడు. దీనికి స్పందించిన గ్రామ కార్యదర్శి మల్లయ్య సమాచారాన్ని స్పీడ్ పోస్ట్ ద్వారా కొంత సమాచారాన్ని పంపించారు. సమాచారం పూర్తిగా లేదని రాతపూర్వకంగా ఎంపీడీవోకు దరఖాస్తుదారుడు ఫిర్యాదు చేశాడు. సమాచార హక్కు చట్టం దరఖాసుదారుడు, వార్డు మెంబరు అయినా అతనిపట్ల కనీస మర్యాద లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతూ సమాచారం అడిగితే ఎస్సీ కేసు పెడతానంటూ బెదిరించాడని వాపోయాడు.. సమాచారం అడిగితే కేసు పెడతారని నేను ప్రశ్నించడంతో నా పట్ల ఇష్టానుసారంగా మాట్లాడుతూ జైలుకు పంపించి బెయిల్ రాకుండా చేస్తానని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడుని నువ్వు ఒంటరిగా తిరుగుతుంటావు మనసులు పెట్టి కొట్టిస్తా చూడు జాగ్రత్తగా ఉండు అని బెదబడిస్తున్నాడు నాకు ఎటువంటి చిన్న హాని జరిగినా దానికి బాధితుడు పంచాయతీ కార్యదర్శి అని మీడియా ద్వారా అందరికీ తెలుపుతున్నాను. నాకు ఆయన నుంచి రక్షణ కల్పించి, కోరిన సమాచారాన్ని ఉన్నాతాధికారులు ఇప్పించాలని కోరాడు.

## పేకాట స్థావరం పై దాడి

లేపాక్షి , అక్టోబర్ 03 ప్రభాత వార్త

లేపాక్షి మండల పరిధిలోని పులమతి గ్రామ పొలాల్లో శుక్రవారం పేకాట ఆడుతున్నారు అన్న సమాచారంతో హిందూపురం రూరల్ సిఐ జనార్దన్ ఆధ్వర్యంలో లేపాక్షి ఇన్చార్జి ఎస్ఐ మునీర్ అహ్మద్ సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. పదివేల మూడు వందల రూపాయలు స్వాధీనం చేసుకున్న మన్నారు. అదేవిధంగా ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనపరుచుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ జనార్దన్ మాట్లాడుతూ, పులమతి గ్రామానికి చెందిన మోల, నాగప్పలు జూద గృహం నిర్వహిస్తున్నారన్నారు. హిందూపురం తదితర ప్రాంతాల నుండి పేకాట ఆడేందుకు వస్తున్నారు అన్న సమాచారంతో దాడులు నిర్వహించామన్నారు. ఇకపై జూదం నిర్వహించేవారు, జూదం ఆడేవారు రెండోసారి దొరికితే వారిపై పిడి యాక్ట్ ప్రయోగిస్తామన్నారు. ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరిగితే పోలీసులకు సమాచారం అందించాలని సిఐ తెలిపారు. దాడుల్లో లేపాక్షి ఇన్చార్జ్ ఎస్ఐ మునీర్ అహ్మద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


## ఖాతాదారులకు సూచన



శ్రీ ఆర్. శ్యామ్ సుందర్ శర్మ గారు
NNND ఏజెంట్ (PIGMY),
కెనరా బ్యాంక్, అనంతపురం-2 బ్రాంచ్
మరణించిన తేది: 17.03.2025

శ్రీ ఆర్. శ్యామ్ సుందర్ శర్మ, కెనరా బ్యాంక్, అనంతపురం-2 బ్రాంచ్ నందు 1977 వ సం॥ నుండి NNND ఏజెంట్‌గా పనిచేస్తున్నారు. వారు 17.03.2025 వ తేదీన మరణించినారు. సదరు శ్రీ ఆర్. శ్యామ్ సుందర్ శర్మ గారి NNND ఖాతాదారులకు సంబంధించిన డైలీ కలెక్షన్ లావాదేవీల విషయంలో ఎలాంటి అభ్యంతరములు ఉన్ననూ నేటి నుండి 30 రోజులలోగా కెనరా బ్యాంక్, అనంతపురం-2 బ్రాంచ్, బ్రాంచ్ మేనేజర్ గారిని సంప్రదించవలయును. అలా నేటి నుండి 30 రోజులలోగా సంప్రదించని యెడల శ్రీ ఆర్. శ్యామ్ సుందర్ శర్మ గారి NNND ఖాతాదారులకు, గడువు లోపు ఎటువంటి ఆక్షేపణలు అందని యెడల, శ్రీ ఆర్. శ్యామ్ సుందర్ శర్మ గారు NNND ఏజెంట్‌గా వసూలు చేసినటువంటి ఖాతాదారుల ఖాతాలు సక్రమమైనవిగా పరిగణించబడును మరియు బ్యాంకులో ఎలాంటి లావాదేవీలు జరుపబడవు అని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

సం/- చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, అనంతపురం-2 బ్రాంచ్, ఫోన్: 94409 05352

